## బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, ఏప్రిల్ 9: మండల కేంద్రానికి చెందిన గూడూరు వెంకట్‌రాజ్‌రెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బుధవారం సాయంత్రం వెంకట్‌రాజ్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. చిన్ననాటి మిత్రుడైన వెంకట్‌రాజ్‌రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు తరఫున ఆయన అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, జంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



నందిగామ, ఏప్రిల్ 9: పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో రూ.5లక్షల జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనులు చేశామని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నర్సింహ, రాములు, శ్రీకాంత్‌గౌడ్, కృష్ణగౌడ్, సుమన్, జంగయ్య, వెంకట్‌రెడ్డి, లింగంగౌడ్, శివకుమార్, సురేశ్, ఈశ్వర్, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, అంతయ్య, రమేశ్, నరేశ్, రామచందర్, బాలరాజ్, శివ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం




పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 9: మున్సిపాలిటీ పరిధి పసుమాముల క్రికెట్ ప్రీమియర్ లీగ్-5 పోటీలు ఘనంగా ముగిశాయి. విజేతగా నిలిచిన జేపీ టైగర్ జట్టుకు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జయశ్రీ రూ.50 వేలు, రన్నర్‌గా నిలిచిన శివసేన జట్టుకు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్ రూ.30వేలు అందజేశారు. క్రీడలతో పోటీతత్వాన్ని పెంచుతాయని స్పాన్సర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మచ్చేందర్, సంతోష్, అజయ్, చరణ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

నందిగామ, ఏప్రిల్ 9: నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్ బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, కుమారస్వామిగౌడ్, శ్రీశైలం, శివకుమార్, వీరేందర్, సాములయ్య, శ్రీనివాస్, భాస్కర్, యాదయ్య, రవితేజ, గిరి, నరసింహ, రాజశేఖర్, వెంకట్‌చారి, నరేశ్ పాల్గొన్నారు.

## భీమ్ దీక్షను విజయవంతం చేయండి



వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, స్వేరోస్ నెట్ వర్క్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివకుమార్

ఆమనగల్లు, ఏప్రిల్ 9: రాష్ట్ర స్థాయి భీమ్ దీక్ష ముగింపు సభ ఈ నెల 13న తలకొండపల్లి క్రాస్ రోడ్‌లో నిర్వహించనున్నట్లు స్వేరోస్ నెట్ వర్క్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో స్వేరోస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో చేపట్టనున్న భీమ్ దీక్ష సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్ గౌడ్‌తో కలిసి నిర్వాహకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ భీమ్ దీక్ష ముగింపు కార్యక్రమానికి సుప్రీం స్వేరో, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా రానున్నట్లు వారు తెలిపారు. కావున పెద్ద ఎత్తున తరలివచ్చి భీమ్ దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బాలస్వామి, స్వేరోస్ సభ్యులు, ఆర్‌ఎస్పీ ఫౌండేషన్ సభ్యులు ఆశ్విన్‌కుమార్, చందు, లింగం పాల్గొన్నారు.

**వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**

కడ్తాల్ : ఈ నెల 13న తలకొండపల్లి మండలంలో నిర్వహించనున్న భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్‌ఎస్‌వో) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ అన్నారు. బుధవారం భీమ్ దీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# ఎండిన తోట.. మిగిలిన దుఃఖం

**2 ఎకరాల్లో టమాట సాగు చేసిన రైతు**
**రూ. లక్ష పెట్టుబడి బూడిద పాలు**
**ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యమంటూ వేడుకోలు**

కొత్తూరు, ఏప్రిల్ 9 : వేసిన టమాట పంట ఎండపోయింది. చేసిన అప్పు అలాగే ఉంది. ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు ఓ గిరిజన రైతు. ఆరుగాలం కష్టపడి రెండు ఎకరాల్లో టమాట వేయగా, కాపుకొచ్చే దశలో నీరు లేక తోట ఎండుపోయింది. ఓవైపు అరకొర పండినా గిట్టుబాటు ధరలేక రైతు అవస్థలు పడుతున్నాడు.

**గిట్టుబాటు ధరలేక..**

కొత్తూరు మండల పరిధిలోని వైఎంతండా అనుబంధ గ్రామం పులిచెర్లతండాలో గిరిజన యువ రైతు సేవ్యానాయక్ 2 ఎకరాల్లో టమాట తోట వేశాడు. అందుకోసం రూ. లక్ష అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టాడు. అయితే పంట చేతికొచ్చే సమయానికి భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు నీరు బందయింది. దీంతో రైతుకు ఏం చేయాలో అర్థం కావడంలేదు. ఒకపక్క టమాటకు గిట్టుబాటు ధరలేదు. మరో వైపు ఉన్న తోట ఎండిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటున్నాడు యువరైతు సేవ్యానాయక్.

**నీరందక పంట ఎండింది..**



2 ఎకరాల్లో తమాటో తోట వేశాం. అందుకోసం రూ. లక్ష అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టాం. పూత, కాయ బాగానే ఉంది. కానీ ఈ దశలో అనుకోని ఆపద వచ్చింది. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు నుంచి తోటకు నీరందించలేని పరిస్థితి ఏర్పడింది. పండిన పంటకు గిట్టుబాటు ధరలేదు. ఉన్న పంట చేతికొచ్చే పరిస్థితి లేదు. ఏంచేయాలో పాలుపోవడంలేదు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలి.

**- సేవ్యానాయక్, పులిచెర్ల తండా, కొత్తూరు మండలం**

**అప్పు ఎలా తీర్చాలి..**



రెండు ఎకరాల్లో వేసిన టమాటో తోట ఎండిపోయింది. నా కొడుకు పెట్టుబడి కోసం తెచ్చిన రూ. లక్ష ఎలా తిరిగి చెల్లించాలో అర్థం కావడంతేదు. రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోకపోతే ఇంటిల్లిపాది ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం తమకు పంట నష్టపరిహారం చెల్లించాలి.

**- సోక్లీ, పులిచెర్లతండా, కొత్తూరు మండలం**




ఆరుట్లలో నిరుపయోగంగా మారిన రైతు వేదిక భవనం

## నిరుపయోగంగా రైతు వేదికలు

మంచాల, ఏప్రిల్ 9: సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయ సాగుపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం మంచాల మండలంలోని ఆరుట్ల, బోడకొండలో రైతు వేదిక భవనాలను నిర్మించింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈరైతు వేదిక భవనాల్లో నిత్యం సమావేశాలు నిర్వహించడమే కాకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు ఇచ్చేవారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం ఈ రైతు వేదిక భవనాలు రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా మారాయి. ఆరుట్ల, బోడకొండలో ఉన్న రైతు వేదిక భవనాలకు కొన్ని నెలల నుంచి కనీసం తాళాలు కూడా తీయకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారడమే కాకుండా రాత్రి వేళల ఆకతాయిలు మద్యం తాగడానికి కూడా వీటిని ఉపయోగించుకుంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి రైతుల ఉపయోగార్థం నిర్మించిన రైతు వేదికలు నేడు రైతులకు ఉపయోగం లేకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం రైతు వేదిక భవనం వద్దకు రావాల్సి ఉన్నప్పటికీ వారు అటు వైపు కన్నెత్తి చూడడం లేదని రైతులు వాపోతున్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది, బీఆర్‌ఎస్ నేతలు తదితరులు

కేశంపేట, ఏప్రిల్ 9: మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బీఆర్‌ఎస్ నేతలు బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎల్‌వీ ప్రసాద్ కంటి దవాఖాన వైద్యులు వంశీ, భాను, కవిత రోగులను పరీక్షించి మందులను అందజేశారు. 250మంది రోగులకు పరీక్షలు నిర్వహించగా, 44మందికి కంటి అద్దాలు, 50మందికి శస్త్రచికిత్సలు చేయాల్సిన అవసరముంటుందని గుర్తించినట్లు వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లేశ్‌యాదవ్, కోఆప్షన్ మాజీ సభ్యుడు జమాల్‌ఖాన్, మాజీ ఉపసర్పంచ్ నరేశ్‌యాదవ్, నాయకులు లక్ష్మయ్య, జగన్‌రెడ్డి, మాధవిదర్శన్, కృష్ణ, కల్పన వెంకటేశ్, మహేందర్‌రెడ్డి, సంతోశ్, రమేశ్, శ్రీను, మహేశ్, బాలయ్యగౌడ్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి



డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

యాచారం, ఏప్రిల్9: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని గున్‌గల్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో అమెజాన్ కంపెనీ సహకారంతో నిర్మించిన డైనింగ్‌హాల్, సోలార్ ప్లాంట్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించి నియోజకవర్గ అభివద్ధికి కృషి చేస్తానన్నారు. ఆదర్శ పాఠశాల అభివృద్ధికి అమెజాన్ సంస్థ ముందుకు రావడం ఎంతో సంతోషకరమన్నారు. మండలంలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి**



యాచారం : మాట్లాడుతున్న సీడీపీవో వినీతాదేవి

కడ్తాల్, ఏప్రిల్ 9: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మక్తమాదారం పంచాయతీ పరిధిలో నిర్వహించిన పోషణ పక్షం వారోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణులకు, బాలింతలకు ఆమె పలు సూచనలు చేశారు. ప్రతి రోజూ పోషకాలు మెండుగా ఉన్న ఆహారాన్ని తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని తెలిపారు. గర్భిణులు మహిళలు, బాలింతలకు, చిన్నారుల, కిశోర బాలికలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. మానసిక, శారీరక ఎదుగదలకు, ఎముకల పటుత్వానికి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆయ శారద, ఆశా వర్కర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య తెలంగాణే లక్ష్యం**

యాచారం : ఆరోగ్య తెలంగాణ తమ ప్రధాన లక్ష్యమని ఐసీడీఎస్ సీడీపీవో వినీతదేవి అన్నారు. బుధవారం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నల్లవెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పోషక విలువలు, అదనపు ఆహార విశిష్టత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పోషకాలను ప్రదర్శించారు. తల్లులకు 1000రోజుల ప్రాముఖ్యతను, పిల్లలకు టీకాలు ప్రాముఖ్యతను వివరించారు. పోషక విలువలను పెంపొందిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీడీపీవో వినీతదేవి మాట్లాడుతూ..తల్లులు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్‌వాడీ సిబ్బంది పనిచేయాలని సూచించారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు తగినంతగా పౌష్టికాహారాన్ని అందించి వారి పెరుగుదలకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తలసి, వైద్య ఆరోగ్య అధికారులు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

**పౌష్టికాహారంపై అవగాహన సదస్సు**

కొందుర్గు : మండలంలోని పులుసుమామిడి, రాంచంద్రాపూర్‌లో గర్భిణులు, బాలింతలకు బుధవారం పౌష్టికాహారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలు, పండ్లు, పప్పు దినుసులు, పల్లి, నువ్వుల పట్టీలు, బెల్లం, గుడ్ల వంటి పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు రాజమ్మ, భాగ్యమ్మ, ఆశ కార్యకర్త విమల పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి



దామరగిద్దలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 9 : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని దామరగిద్ద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు సకల సౌకర్యాలు (వసతులు) ఉన్నాయని అన్నారు. స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీవోకు సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ జిల్లా నాయకుడు నరసింహ, పంచాయతీ కార్మికులు

## పంచాయతీ కార్మికుల సమ్మె సైరన్

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 9: మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఈనెల 19నుంచి చేయబోయే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నరసింహ కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీవోకు సమ్మె నోటీసు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని, జీవో నంబర్ 51ని సవరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు రెండో పీఆర్సీ అందించాలని, ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ నెల 19 నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించాలని పిలుపునిచ్చారు. పెండింగ్ వేతనాలు, డ్రెస్సులు, సబ్బులు ఇవ్వకపోతే సమ్మెను కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు అంజయ్య, బాలయ్య, లక్ష్మయ్య, జ్యోతి, కవిత, భిక్షపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వధువుకు పెండ్లి కానుక అందజేత

కడ్తాల్, ఏప్రిల్ 9: మండల పరిధిలోని మైసిగండి గ్రామానికి చెందిన రామావత్ హీరీ-చిన్నానాయక్ కుమార్తె జయంతి వివాహం బుధవారం జరిగింది. ఈ మేరకు గ్రామానికి చెందిన రాందాసునాయక్ పెండ్లి వేడుకలో పాల్గొని పెండ్లి కూతురుకి రూ.10వేలు పెండ్లి కానుక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేదలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు బుజ్యానాయక్, పంత్యానాయక్, రాజునాయక్, శ్రీనూనాయక్, వినోద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తాం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 9 : ఫరూఖ్‌నగర్ మండలంలోని కందివనం, చించోడ్ గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో 100శాతం సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. గ్రామాలు, తండాల అభివృద్ధితోనే రాష్ట్రం మరింతగా పురోగతి సాధిస్తుందన్నారు. రెండు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు రూ.19లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బాలరాజుగౌడ్, రాజు, యాదయ్య, రఘురాం, అక్బర్, ప్రసాద్, రాజేందర్‌రెడ్డి, శేఖర్, నవీన్ పాల్గొన్నారు.

**సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల పరిధి ఇబ్రహీంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శంగా నిలుపుతామన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్‌యాదవ్, మాజీ వార్డు సభ్యుడు రవీందర్ గౌడ్, స్థానిక నేతలు సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహులు, మహమ్మద్ చాన్ పాషా, మహమూద్, రవీందర్ గౌడ్, జగన్‌గౌడ్, నర్సింహులు, దర్శన్ గౌడ్, బి.సత్యం, రమేశ్, శ్రీను, వెంకటయ్య, బి.యాదయ్య, ఉస్మాన్, బషీర్, అజీమ్, సలీం, భిక్షపతి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# పోలీసుల ముమ్మర తనిఖీలు

**పలువురిపై కేసు నమోదు**

కొందుర్గు, ఏప్రిల్ 9: సైబరాబాద్ కమిషనరేట్ ఆదేశాల మేరకు కేశంపేట పోలీసులు మండలంలోని అల్వాల, కొత్తపేట గ్రామాల్లో బుధవారం రాత్రి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నరహరి మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా కిరాణ దుకాణంలో 12లీటర్ల మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనం ఇచ్చిన వ్యక్తిపై సైతం కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రాజ్‌కుమార్‌తో పాటు హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**కొందుర్గులో..**

కొందుర్గు పోలీసుల విజబుల్ తనిఖీల్లో భాగంగా బుధవారం 26వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో సీఐ నర్సయ్య పర్యవేక్షణలో కిరాణ దుకాణాల్లో మద్యం సీసాలు గుర్తించామని, అలాగే మద్యం సీసాలతోపాటు నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పత్రాలు లేని 20బైక్‌లతోపాటు 6ఆటోలను సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ప్రణయ్, హెడ్‌కానిస్టేబుళ్లు సక్రియానాయక్, అనంతరాములు, కానిస్టేబుళ్లు శ్రీను, బాలరాజు, పద్మ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు

కొత్తూరు, ఏప్రిల్ 9: మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. కొత్తూరు మండల కేంద్రంలో బుధవారం జరిగిన మున్సిపల్ కార్మికుల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్తూరు మున్సిపాలిటీలో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. మున్సిపల్‌లో నిధులు ఉన్నా కార్మికుల రక్షణ, సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలేదన్నారు. కాంట్రాక్టు కార్మికులను కూడా వారాంతపు సెలవు ఇవ్వాలని ప్రభుత్వ జీవోలు చెబుతున్నా అమలు కావడంలేదని వాపోయారు. ఏప్రిల్ 12న జరిగే జిల్లా మహాసభలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు సంజీవ, జంగయ్య, దేవమ్మ, మంజుల, రామకృష్ణ పాల్గొన్నారు.